క్లుప్తంగా

చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

చీరాల రూరల్: విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకున్నప్పుడు తగిన న్యాయ సహాయం అందుతుందని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా అన్నారు. జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం బైపాస్ రోడ్డులోని ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో మండల న్యాయ సేవాధికార సంస్థ చీరాల ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ర్యాగింగ్‌లకు పాల్పడితే పోలీసు కేసులు నమోదవుతాయన్నారు. దీనివల్ల ఉద్యోగాలు రావన్నారు. ముందుగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు న్యాయమూర్తి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్‌బాబు, న్యాయవాది ఆసాది సతీష్‌రెడ్డి, పీఎల్వీ ఎస్కే మతిన్, షిలోహ్ ఆర్క్, వైస్ ప్రిన్సిపల్ సామ్యూల్ జాన్, గుర్రం బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌గా జజ్జర


జజ్జర ఈశ్వరమ్మ

మేదరమెట్ల: అద్దంకి మార్కెట్ యార్డు చైర్మన్‌గా కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు భార్య ఈశ్వరమ్మను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఏఎంసీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితో పాటు టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఏపీ శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య, ఏఎంసీ మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం


గ్రంథాలయ వారోత్సవాల్లో వైస్ ఎంపీపీ, ఉపాధ్యాయులు

కారంచేడు: గ్రంథాలయాలతో విజ్ఞానం పెంపొందించుకోవచ్చని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారంచేడు చెరువుకట్ట మీద ఏర్పాటు చేసిన గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలను వైస్ ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ నాగయ్య, తేళ్ల చింపిరమ్మ, ఉపాధ్యాయురాలు ఉషారాణి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా క్రీడాకారులకు ఉపయోగం


మాట్లాడుతున్న ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసులు

అద్దంకి: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం క్రీడాకారులకు ఉపయోగంగా ఉంటుందని పర్చూరు ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసులు అన్నారు. స్థానిక ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో వివిధ ఆటలకు సంబంధించిన కోర్టులు ఏర్పాటు చేయడంలో మెలుకువలు నేర్చుకుని ఆయా పాఠశాలలో వలంటీర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈవో గంగాధర్, మరో ఎంఈవో సుధాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మేదరమెట్ల: క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపీడీవో సురేష్ బాబు అన్నారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి పోటీలు ఉంటాయన్నారు. గ్రామ, మండల స్థాయిలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో, అందులో రాణించిన వారు రాష్ట్ర స్థాయిలో ఆడేందుకు వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా మేదరమెట్ల, పమిడిపాడు, దైవాలరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.

పండిట్ నెహ్రూ సేవలు మరువలేనివి


చీరాల విఠల్‌నగర్‌లో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


మున్నంవారిపాలెంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు


పంగులూరులో నెహ్రూ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రోటరీ సభ్యులు, నాయకులు

- వేడుకగా బాలల దినోత్సవం
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు
- మాజీ ప్రధాని జవహర్‌హర్ లాల్ నెహ్రూకు ఘన నివాళులు

చీరాల అర్బన్/వేటపాలెం: దేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పరిపాలన సువర్ణాక్షరాలతో లఖించారని, దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పేర్కొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం చీరాల రూరల్ మండలం తోటవారిపాలెంలోని వీరయ్యనగర్‌లోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ స్కూల్‌లో కార్స్ సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్, ఎంఈవో పి.సుబ్రహ్మణ్యేశ్వరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ బాలలంటే ఆయనకు ఎంతో అమితమైన ప్రేమ అన్నారు. ఎంఈవో మాట్లాడుతూ నెహ్రూ క్రమశిక్షణ, నైతిక విలువతో జనరంజక పరిపాలన అందించారన్నారు. మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, మహిళా పోలీసు జి.రేణుక, హెచ్‌ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పట్టణంలోని విఠల్‌నగర్‌లోని ఎస్‌ఏఆర్‌ఎం ఎయిడెడ్ స్కూల్‌లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.వీరాంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

✎ లలిత కళాసమితి ఆధ్వర్యంలో వేటపాలెం సారస్వత నికేతన గ్రంథాలయం ప్రాంగణంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పలువురి వేషధారణలతో ఆకట్టుకున్నారు. పొట్టిసుబ్బయ్యపాలెం మండల పరిషత్ పాఠశాల్లో ఎంఈవోలు సుబ్బయ్య, పురుషోత్తం పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించారు.

✎ విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని డిప్యూటీ డైరెక్టర్ పీర్ అహ్మద్ పేర్కొన్నారు. చీరాల శాఖా గ్రంథాలయాన్ని డిప్యూటీ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీడీవో నేతాజీ, లైబ్రేరియన్ డి.ధనమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమైక్య భారతానికి నెహ్రూ ప్రణాళికలు..

అద్దంకి/అద్దంకి రూరల్/మేదరమెట్ల/జే పంగులూరు/బల్లికురవ: జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా సమైక్య భారతానికి ప్రణాళికలు రచించి దేశ సౌభాగ్యానికి పాటుపడ్డారని హెచ్‌ఎం ఎస్ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మైలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సంతమాగులూరులో లైబ్రేరియన్ బాదం విజయభాస్కర్ నెహ్రూచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అద్దంకి పట్టణంలోని ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పర్చూరు డిప్యూటీ డీవో ఆర్ శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. హెచ్‌ఎం కటకం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

✎ అద్దంకి రూరల్ ఎన్టీఆర్ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ జయంతి సందర్భంగా హెచ్‌ఎం కోట అంజమ్మ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏకే శైలజ, జీవన జ్యోతి,శ్రీదేవి, సీతాపతి, రేణుకాదేవి, రోజా రాణి, స్వర్ణలత పాల్గొన్నారు.

✎ నెహ్రూ జయంతి వేడుకలు రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ చైర్మన్ రాయిని ప్రమీళ, పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు కరణం హనుమంతురావు గ్రామంలోని నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిని వెంకటసుబ్బారావు, రోటరీ క్లబ్ కోశాధికారి గుర్రం ఆంజనేయులు, రోటరీ కన్వీనర్ చిలుకూరి వీరరాఘవయ్య, సభ్యులు ఇమ్మిడిశెట్టి సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకుడు గుడిపూడి రామారావు తదితరులు పాల్గొన్నారు. బల్లికురవలో లైబ్రేరియన్ ఆధ్వర్యంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

విజ్ఞాన సంపత్తిని పెంచేవి గ్రంథాలయాలు..

చినగంజాం/కారంచేడు/యద్దనపూడి/మార్టూరు: విద్యార్థుల్లో విజ్ఞాన సంపత్తిని పెంచేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని చినగంజాం ఎంఈవో అజయ్‌బాబు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హెచ్‌ఎం డీ రత్నకుమారి, జనవిజ్ఞాన వేదిక మండల శాఖ అధ్యక్షుడు ఎస్ నరసింహారావు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ పర్వతరెడ్డి కాంతారావు తదితరులు మాట్లాడారు.

✎ పర్చూరులో బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం అశ్విని, లైబ్రేరియన్ జీ శ్రీనివాసరావు, శాతవాహన హైస్కూల్‌లో డైరక్టర్ తేళ్ల అనురంజని ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు.

✎ ఇంకొల్లు మండలంలోని ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పిడవర్తి పేరిరెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.

✎ మార్టూరు మండలం రాజుగారిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక వెంకయ్య ఆశ్రమంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు.

✎ కారంచేడు మండలంలోని నందిగుంటపాలెం ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. మండలంలోని దగ్గుబాడు ఉర్దూ, మొయిన్‌లో హెచ్‌ఎం భవనం శ్రీనివాసరెడ్డి, బెనజీర్‌బుట్టో, మహాలక్ష్మమ్మలు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ నెరవేర్చిన ఏకైక సీఎం జగనన్నే

- శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య
- ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం


మేదరమెట్ల 'వై ఏపీ నీడ్స్ జగన్' ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


మార్టూరులో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు


వైకుంఠపురంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు

మేదరమెట్ల/బల్లికురవ: అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలంటే మరలా మనం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల సచివాలయం-2 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు మరలా జగనే ఎందుకు కావాలంటే ? ప్రచార కార్యక్రమాన్ని ఆయన మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగన్ ఇచ్చిన హామీలను, ఇవ్వని హామీలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందించగలిగారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలు అందాలంటే మరలా జగనన్ననే సీఎంగా చేసుకుందాం అంటూ చైతన్య ప్రచారం చేశారు. ఆయన వెంట ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ, మండల అధ్యక్షుడు రావి శ్రీధర్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కోయి అంకారావు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

☛ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలాంటివని అందులో భాగంగానే సీఎం జగనన్న ప్రభుత్వం ముందుకు పోతోందని ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల సచివాలయం-2 పరిధిలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పార్టీ జెండా ఆవిష్కరించి పథక లబ్ధిదారుల జాబితా ప్రదర్శించారు. సచివాలయ పరిధిలో రూ.16.64 కోట్ల లబ్ధిదారుల ఖాతాల్లో చేరిందని ఎంపీడీవో సురేష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుశీల, ఈవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ ఓబులేసు, వైస్ ఎంపీపీ జీ.నరేష్‌కుమార్, గ్రామ, మండల నాయకులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

☛ కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు నేరుగా బ్యాంకు ఖాతాకు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, బల్లికురవ మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. మంగళవారం ఉప్పుమాగులూరు- 2 సచివాలయంలో పథక లబ్ధిదాల జాబితాను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జేసీఎస్ అధ్యక్షుడు టీ నరేష్, ఈవోఆర్డీ సుమతి, సెక్రటరీ సీహెచ్ వరప్రసాదరెడ్డి, స్థానిక నేతలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి అందరూ కృషిచేయాలి..

చీరాల: రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అందించని సంక్షేమ పథకాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి అన్నారు. మంగళవారం చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెం-3 సచివాలయ పరిధిలో పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరించారు. సంక్షేమ పథకాల ద్వారా ఈపూరుపాలెం సచివాలయ పరిధిలో రూ.36.50 కోట్లు లబ్ధిదారులకు నేరుగా అందాయన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల మండల పార్టీ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ బోయిన కేశవులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నల్లబోతుల రాజ్‌కుమార్, బిట్రా శ్రీనివాసరావు, పర్వతనేని శ్రీనివాసరావు, ఎ.నారాయణ, గుంటూరు వెంకటసుబ్బారావు, గుర్రం బుజ్జి, బుర్ల మురళి తదితరులు పాల్గొన్నారు. అలానే మున్సిపాలిటీలోని క్లస్టర్-1, వైకుంఠపురం-2 సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు-1 కొండ్రు బాబ్జి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జి కోలా శివ, మున్సిపల్ కౌన్సిలర్లు అప్పల అరుణ, ఈసర్ల సుజాత, గుంటూరు ప్రభాకరరావు, కె.యానాదిరావు, పొత్తూరి సుబ్బయ్య, గోలి జగదీష్, కో-ఆప్షన్ సభ్యుడు షేక్ కబీర్, పార్టీ నాయకులు కోడూరి ప్రసాద్‌రెడ్డి, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, షేక్ సుభాని, అప్పల శ్రీనివాసరెడ్డి, డొక్కా ప్రవీణ్, అన్నం సతీష్, మామిడాల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

☛ దేశ చరిత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే అని వేటపాలెం ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సచివాలయం-3 పరిధిలో ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ముందుగా పార్టీ జండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొద్దు సుబ్బారావు, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, సర్పంచ్ కందేటి రమణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పులి వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, కట్టా జార్జి శ్యామేలు, అందే కృష్ణ, ఖాదర్, ఆవుల అశోక్, దంతం హనుమంతరావు, జమ్మి ప్రసాద్ రెడ్డి, పృథ్వీ చంద్రమోహన్, పిట్లు హనమంతరావు, సజ్జా చంద్ర, వేటగిరి సంజీవరావు, మధు, రవి, లోకేశ్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

మార్టూరు: మార్టూరు సచివాలయం-3 పరిధిలో నాయకులు, అధికారులు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా శాంతిబాయి నాయకులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు. పథకాల కోసం ప్రభుత్వం ఖర్చు చేసిన రూ 24.21 కోట్లకు సంబంధించిన వివరాలను సచివాలయంలో జాబితా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాకోలు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు పఠాన్ కాలేషావలి, రాజా నాయక్, రవిచంద్, అట్లూరి సుకుందరావు, గద్దం మస్తాన్‌వలి, మైలా నాగేశ్వరరావు, సులేమాన్, ఎంపీటీసీ కరిముల్లా, కొండ మస్తాన్, వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

☛ గ్రామాల్లో అర్హులైన ప్రతి ఇంటికీ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటుందని కారంచేడు వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు అన్నారు. సాయంత్రం ఆయన మండల కేంద్రమైన కారంచేడు-3 సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, ఈఓ అంజయ్య, గ్రామంలోని అన్ని సచివాలయాల సిబ్బంది, పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో బాగంగా వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ షేక్ మస్తాన్ వలి, ఎంపీపీ బండారు అనూషలు కార్యక్రమం గురించి మాట్లాడారు. కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు జిల్లా కార్యదర్శి షేక్ బాబుల్లా, ఎంపీటీసీ రావి పేరయ్య, సచివాలయ కన్వీనర్‌లు దుడ్డు తిమోతి, సీనియర్ నాయకులు షేక్ షంషుద్దీన్, తన్నీరు రామారావు, రంగయ్య, శ్రీను, అమ్మిశెట్టి శ్రీను, బండారు ప్రసంగి,సయ్యద్ సుభాని,బండారు రాజ్ కుమార్, షేక్ మాలిక్, అంకమ్మ కాలనీ వాసులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో లబ్ధి పొందని ఇల్లు లేదు

- గడప గడపలో ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


వృద్ధురాలితో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకం లబ్ధి పొందని ఇల్లు లేదంటే అతిశయోక్తి కాదని.. అంతటి చరిత్ర జగనన్నకే సాధ్యమైందని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని శంఖవరప్పాడు గ్రామం, గోవిందాపురంలో 3వ రోజు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అన్ని పథకాలు అందుతున్నాయని జగనన్న పాలనలో సంతోషంగా ఉన్నామని లబ్ధిదారులు వివరించారు. ఈసందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు విని మోసవపోద్దని సూచించారు. సచివాలయం, వలంటీర్లు వల్ల అన్ని రకాల పౌరసేవలు సులభంగా ఇంటివద్దనే అందుతున్నాయని లబ్ధిదారులు. కార్యక్రమంలో తొలుతగా చైతన్య గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్మోహన్‌రెడ్డి, ఎంపీపీ అవిశెన జ్యోతి, సర్పంచ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీక పూజలు


చీరాలలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

చీరాల అర్బన్: కార్తీక మాసం తొలి రోజు మంగళవారం దేవాలయాలు భక్తులతో కిక్కిరిసోయాయి. పట్టణంలోని దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే భక్తులు దేవాలయానికి చేరుకుని పూజలు నిర్వహించారు. పట్టణంలోని చీరాల, పేరాల శివాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. పేరాల శివాలయంలోని పునుగు రామలింగేశ్వరస్వామికి విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమాసంలో వచ్చే సోమవారాలు, కోటి సోమవారాలు, కార్తీక పౌర్ణమి పర్వదినాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అద్దంకి: కార్తీకమాస పూజలకు దక్షిణకాశిగా పేరుగాంచిన మండలంలోని మణికేశ్వరంలోని మల్లీశ్వర స్వామి దేవాలయం ముస్తాబైంది. ఆలయాన్ని దేవదాయ శాఖ సహకారంతో కమిటీ ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నెల రోజుల పాటు ఆలయంలో వివిధ రకాల పూజలు నిర్వహించనున్నారు.

వెంకటేష్‌ను పరామర్శించిన మంత్రి మేరుగు


వెంకటేష్‌తో మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

చీరాల: హైద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను మంగళవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌లు పరామర్శించారు. ఆయనతో కొద్దిసేపు మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలకు నీళ్ల ట్యాంక్ బహూకరణ

పర్చూరు (చినగంజాం): రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో యద్దనపూడి మండలంలోని పోలూరు గ్రామంలోని పర్చూరు శేషాచార్య ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థుల అవసరాల కోసం నీళ్ల ట్యాంక్‌ను బహూకరించారు. సుమారు 300 లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్‌ను మంగళవారం పాఠశాలకు అందజేశారు. సమావేశంలో క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు, కరస్పాండెంట్ రావిపాటి సీతయ్య, అసిస్టెంట్ గవర్నర్ టీరమేష్ చంద్ర, హెచ్‌ఎం వీ పద్మజ పాల్గొన్నారు.

ఐటీ వింగ్ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

పర్చూరు (చినగంజాం): వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ వాల్‌పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే, పర్చూరు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఐటీ వింగ్ ఇన్‌చార్జ్ గూడ కృష్ణారెడ్డితో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 18న విజయవాడలో జరిగే కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్రం సుబ్బారెడ్డి, అన్నంబొట్ల వారిపాలెం సొసైటీ అధ్యక్షురాలు గోరంట్ల శివకుమారి, చెరుకూరు సర్పంచ్ సుబ్బారావు, నాయకులు కోట హరిప్రసాద్, కోట శ్రీనివాసరావు, ముప్పాళ్ల రాఘవయ్య, కుంచెనపల్లి రమేష్, మల్లా శ్రీనివాసరావు, అల్లాడి చెన్నయ్య, జూపూడి రోశయ్య, కురాకుల ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.